# సచివాలయ ఉద్యోగాల రాత పరీక్షలు వాయిదా

అమరావతి, జూలై 19(ఆంధ్రజ్యోతి): గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగాలకు సంబంధించిన రాత పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది ట్విట్టర్‌లో తెలిపారు. పేజ్-2 గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగాలకు రాత పరీక్షలను ఆగస్టు రెండో వారంలో నిర్వహిస్తున్నట్టు గతంలో ప్రకటించారు. అయితే, కరోనా వ్యాప్తి కారణంగా ఆ పరీక్షలను వాయిదా వేయాలని నిర్ణయించామని, ఎప్పుడు నిర్వహించేదీ తర్వాత తెలియజేస్తామని ద్వివేదీ ట్వీట్ చేశారు.

## ఖాళీ పోస్టులను మెరిట్ అభ్యర్థులతో భర్తీ చేయండి

సచివాలయాల్లో ఇప్పటికే పనిచేస్తున్నవారు వివిధ పోటీ పరీక్షలు రాసి ఉన్నత ఉద్యోగాలు పొందడంతో ఖాళీ అయ్యే పోస్టులను మిగిలిన మెరిట్ అభ్యర్థులతో భర్తీ చేయాలని ఏపీ నిరుద్యోగ జేఏసీ అధ్యక్షులు హేమంత్‌కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.